# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 491 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, శుక్రవారం.17.10.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ప్రతి భారతీయుడి బాగు కోసం శ్రీశైలంలో ప్రార్ధించాను ప్రధాని మోదీ

**శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ప్రధాని మోదీ**
**దేశ ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు చేసినట్టు వెల్లడి**
**ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**
**శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన ప్రధాని**
**మల్లన్నను దర్శించుకున్న నాలుగో ప్రధానిగా నరేంద్ర మోదీ**
**రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

కర్నూల్ జి ల్లా నివాస్ న్యూస్

అక్టోబర్ 16ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రధాని వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం యొక్క విశిష్టతను, చారిత్రక ప్రాముఖ్యతను అర్చకులు ప్రధానికి వివరించారు. అనంతరం ప్రధాని తన పర్యటనకు సంబంధించిన ఫోటోలను 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. ఈ పర్యటనతో శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న నాలుగో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు.




గతంలో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు ఈ ఆలయాన్ని సందర్శించారు. ప్రధానిగా మోదీ శ్రీశైలానికి రావడం ఇదే తొలిసారి. ఆలయ దర్శనం తర్వాత ప్రధాని మోదీ శ్రీశైలంలో ఉన్న శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. 1677లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఈ క్షేత్రాన్ని సందర్శించిన దానికి గుర్తుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి ధ్యాన మందిరాన్ని, శివాజీ విగ్రహాన్ని ప్రధాని పరిశీలించారు. కేంద్రం నిర్వాహకులు దాని ప్రాముఖ్యతను మోదీకి వివరించారు. అంతకుముందు కర్నూలు విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ రాష్ట్రంలో పరిశ్రమలు, విద్యుత్, రోడ్లు, రైల్వేలు, రక్షణ, పెట్రోలియం వంటి పలు రంగాలకు చెందిన సుమారు రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. నన్నూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ సంస్కరణలపై జరిగే బహిరంగ సభలో కూడా ఆయన ప్రసంగించనున్నారు.

## కొండా సురేఖ దేవాదాయ శాఖ ఫైల్స్ అన్ని అప్పగించాలి



హైద్రాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16

కొండా సురేఖ దేవాదాయ శాఖలోని ఫైల్స్ అన్ని అప్పగించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం.

## గురువారం రోజు కర్నూలు, శ్రీశైలంలో ప్రధాని మోదీ పర్యటన.



కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 16

ఉ.10:30 గంటలకు ఓర్వకల్ ఎయిర్‌పోర్టుకు మోదీ.. హెలికాప్టర్‌లో శ్రీశైలం వెళ్లనున్న ప్రధాని మోదీ. ఉ.11:15కి శ్రీశైలంలో ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు.. శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించనున్న మోదీ. శ్రీశైలంలో దర్శనం అనంతరం కర్నూలు వెళ్లనున్న మోదీ.. మ.2:30 గంటలకు కర్నూలు చేరుకోనున్న ప్రధాని మోదీ. ఓర్వకల్, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ల సహా రూ.13,400 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు. అనంతరం కర్నూలులో సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్ సభ.. బహిరంగ సభకు హాజరుకానున్న ప్రధాని మోదీ. సభలో పాల్గొననున్న చంద్రబాబు, పవన్, మంత్రులు.

## కర్నూలులో సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ బచత్ ఉత్సవ్ బహిరంగ సభకు ప్రధాని మోదీతో కలిసి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ

కర్నూల్ జిల్లా నివాస్ న్యూస్

అక్టోబర్ 16 శక్తిపీఠం, జ్యోతిర్లింగం ఒకేచోట కొలువై ఉన్న దివ్యక్షేత్రం శ్రీశైలం, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పుట్టిన పౌరుషాల గడ్డ లో జీఎస్టీ బచత్ ఉత్సవ్ సభకు ప్రధాని హాజరు కావటం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రధాని మోదీకి ఏపీ ప్రజల తరపున అభినందనలు. ముఖ్యమంత్రిగా. ప్రధానిగా 25 ఏళ్లుగా ప్రజాసేవలో ఉన్న ప్రధానికి ప్రత్యేక అభినందనలు. సరైన సమయంలో సరైన చోట సరైన వ్యక్తిగా ప్రధాని మోదీ ఓ విశిష్టమైన వ్యక్తి.. 21వ శతాబ్దపు నేత. ఎందరో ప్రధానమంత్రులతో కలిసి పని చేసినా మోదీ లాంటి వ్యక్తిని చూడలేదు. విరామం, విశ్రాంతి లేకుండా నిర్విరామంగా ప్రజాసేవలోనే ఉంటున్న అరుదైన వ్యక్తి మోదీ ప్రధాని మోదీ తెచ్చిన సంస్కరణలు దేశానికి గేమ్ చేంజర్లుగా




మారాయి. ప్రగతిశీల దేశంగా 2047 నాటికి భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచి సూపర్ పవర్ గా తయారవుతుంది. 11 ఏళ్లలో 4 కోట్ల కుటుంబాలకు పక్కా ఇళ్లు, 81 కోట్ల మందికి ఉచితంగా రేషన్, 144 వందే భారత్ రైళ్లు, 55 వేల కి.మీ మేర కొత్త హైవేలు, 86 ఎయిర్ పోర్టులు, 16 ఎయిమ్స్ ఆస్పత్రులు నిర్మించిన ఘనత ప్రధాని మోదీదే. 7 ఐఐటీలు, 8 ఐఐఎంలను తీసుకువచ్చిన రికార్డు కూడా ప్రధాని మోదీదే ఇది ఆల్ టైం రికార్డు. ప్రధాని సంకల్పంతోనే 11 ఏళ్ల క్రితం 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ 4వ స్థానానికి వచ్చింది. 2028 నాటికి 3వ, 2038కి 2వ ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుంది. ఆర్థికంగా మనం బలం ఏంటో ఈ విజయాలు చెబితే...సైనికంగా మన బలం ఏంటో ఆపరేషన్ సింధూర్ చాటింది.

## సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16

50% రిజర్వేషన్లు దాటకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ ఎల్ పి.ని కొట్టేసిన సుప్రీం కోర్టు 50% రిజర్వేషన్లు దాటకూడదని నిబంధన ఉన్నప్పుడు సర్వే చేసి లాభం ఏంటి? అసలు చట్టం చేయకుండా జీవో ఎలా ఇస్తారు?

## హైదరాబాద్ : జగన్ విదేశీ పర్యటనపై కోర్టును ఆశ్రయించిన సీబీఐ.

ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ 16

విదేశీ పర్యటనకు వెళ్లిన జగన్ తన సొంత ఫోన్ నెంబర్‌కు బదులు మరో నెంబర్ ఇచ్చారని మెమో దాఖలు చేసిన సీబీఐ. బెయిల్ షరతులు ఉల్లంఘించినందుకు జగన్ పర్యటన అనుమతిని రద్దు చేయాలని కోర్టును కోరిన సీబీఐ. కౌంటర్ దాఖలు చేయాలని జగన్ తరపు లాయర్‌కు సీబీఐ కోర్టు ఆదేశం. మెమోపై నేడు విచారణ చేపట్టనున్న సీబీఐ కోర్టు.



## నేడు కెఎల్‌యులో ఉపగ్రహ ప్రయోగం

తాడేపల్లి రూరల్ : కెఎల్ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన 34 మంది విద్యార్థులు ఆరు నెలలపాటు శ్రమించి రూపొందించిన 3 రకాల ఉపగ్రహాలను (శాటిలైట్స్) శనివారం ఉదయం 5:30 నుంచి 8 గంటల మధ్యలో ప్రయోగించనున్నారు. తమ వర్సిటీ సొంత టెక్నాలజీతో రూపొందించిన చిన్న తరహా ఉపగ్రహ ప్రయోగం చేయబోతున్నామని వీసీ డాక్టర్ జి.పార్ధసారదివర్మ తెలిపారు. భూమి నుండి సుమారు 12-13 కిలోమీటర్ల ఎత్తులో ఉంటూ 800 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తూ వాతావరణంలో వస్తున్న మార్పుల పరిశోధన, టెలిమెట్రీ పరీక్ష ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తూ పరిశోధనలు చేయడానికి కెఎల్ శాట్ పేరుతో చిన్న ఉపగ్రహాన్ని ఆకాశంలోకి పంపడానికి తమకు అనుమతులు వచ్చాయన్నారు. లాంచ్ ప్యాడ్‌గా గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్‌లోని క్రికెట్ మైదానాన్ని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రయోగం తమకు ఇది రెండవదని చెప్పారు.

## పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి ఊరట

న్యూఢిల్లీ :పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి ఊరట లభించింది. అదనపు సాక్షులను అనుమతిస్తూ దిగువ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను గౌహతి హైకోర్టు కొట్టివేసింది. క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై ఉత్తర్వులు జారీ చేస్తూ.. జస్టిస్ అరుణ్ దేవ్ చౌదరితో కూడిన సింగిల్ జడ్జ్ బెంచ్ సోమవారం కామ్రూప్ మెట్రోపాలిటన్ అదనపు సెషన్స్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వును పక్కన పెట్టింది. ఈ కేసులో ట్రయల్ కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త అంజన్‌కుమార్ బోరా దాఖలు చేసిన తొమ్మిదేళ్ల నాటి పరువునష్టం కేసులో .. 2023 మార్చిలో ట్రయల్ కోర్ట్ మెజిస్ట్రేట్ ఆరుగురు సాక్షుల వాంగ్మూలాలను రికార్డింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ముగ్గురు అదనపు సాక్షుల జాబితాను అనుమతించేందుకు నిరాకరించింది.










# రేవంత్ రెడ్డి సర్కారు కు ఎదురుదెబ్బ సుప్రీంకోర్టు

తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం.



నివాస్.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్ల డ్రామా 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? బీసీల మీద చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడు మీ క్యాబినెట్లో ఉన్న బీసీ మంత్రులను ముఖ్యమంత్రిని చేయాలి చిత్తశుద్ధి ఉంటే మీ జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కోట్లాట పెట్టండి తెలంగాణ ఉద్యమకారుడు రుద్రసముద్రం రామలింగం మక్తల్ మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయని,22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంతు రెడ్డి గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేసారే తప్ప,బీసీలకు 42శాతం రిజర్వేషన్లను సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని తెలంగాణ ఉద్యమకారుడు రుద్రసముద్రం రామలింగం మక్తల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్ రెడ్డి, తెలివిగా దాన్ని పక్కదోవ పట్టించారన్నారు. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీసారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసారని, రేవంత్ రెడ్డి ఇప్పటికైనా డ్రామాలు ఆపి, మీకు, మీ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు విషయంలో ఢిల్లీలో కొట్లాడి, పార్లమెంట్లో చట్టం చేయించి,తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించాలన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేసి, ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించాలే తప్ప గల్లి ఉద్యమాలతో జరిగేది ఏమీ లేదన్నారు

# 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో సిపిఆర్ అవగాహన శిక్షణా కార్యక్రమం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ధన్వాడ లోని జీవీకే ఈ ఎం ఆర్ ఐ 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో జూనియర్ కాలేజ్ విద్యార్థులకు సి పి ఆర్ కార్డిఓ పుల్మనరీ రెసుసైటేషన్ పై అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది.గుండెపోటు వచ్చినప్పుడు తక్షణ సహాయం అందించడానికి సి పి ఆర్ విధానం ఎలా చేయాలి, అలాగే దాని ప్రాముఖ్యత ఏంటో గురించి ఈ ఎం టీ భరత్ కుమార్ విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో 108 నారాయణపేట జిల్లా మేనేజర్ సి.రాఘువేంద్ర ,జూనియర్ కాలేజి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అంజనేయుయిల్ స్కూల్ సిబ్బంది సభ్యులు, పైలట్లు ఆనంద్, రాజు మరియు ఈ ఏం టీ భీంరెడ్డి లక్ష్మీ నారాయణ, పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కెజిబీవీ) ను ఆకస్మిక తనిఖీ

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

కురవి అక్టోబర్16(నివాస్ న్యూస్)



గురువారం జిల్లా కలెక్టర్ కురవి మండలం నేరేడ గ్రామంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, స్టడీ రూమ్స్, తరగతి గదులు, స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించారు. తరగతి గదిలో జరుగుతున్న విద్యా బోధనలను స్వయంగా పిల్లల విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఏఐ డిజిటల్ తరగతులు, ద్వారా ప్రతీ సబ్జెక్ట మీద పిల్లవిద్యా సామర్థ్యాలను పెంపొంది%శీ%చాలని, అందుకు అనుగుణంగా సంబంధిత టీచర్స్, పిల్లల హాజరు శాతం పెంచాలని సూచించారు,. డైట్ మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన, ఆహారాన్ని అందించాలని, తాజా కూరగాయలు, స్వచ్ఛమైన ఆహార పదార్థాలతోనే బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, సిద్ధం చేయాలని సూచించారు.షెడ్యూల్ ప్రకారం పిల్లల యొక్క హెల్త్ ప్రొఫైల్ ను మెయింటైన్ చేస్తూ వైద్య పరీక్షలు నిర్వహించాలని వారి యొక్క ఆరోగ్య మానసిక సమస్యలపై కౌన్సిలింగ్ ఇవ్వాలని, వసతి గృహంలో వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉ ండే చర్యలు తీసుకోవాలని సూచించారు.వసతి గృహాల పరిసరాలు తరగతి గదులు మరుగుదొడ్లు తదితర ప్రదేశాలలో క్రమం తప్పకుండా పక్కాగా సానిటేషన్ నిర్వహించాలని తద్వారా ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాలు,అంగన్వాడి కేంద్రాలు,పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారులు తహసిల్దారులు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు ఇప్పటికే ప్రత్యేక డ్రైవ్ ద్వారా మూడు రోజులు అన్ని వసతి గృహాలను తనిఖీలు పరిశీలనలు చేశారని, హెల్త్ ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, లపై నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక వసతి గృహం స్పెషలాఫీసర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# మక్తల్.లో మధ్యాహ్న భోజనంలో పురుగులు. విద్యార్థుల ధర్నా



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మరోసారి మధ్యాహ్నం భోజనంలో పురుగులు రావడంతో విద్యార్థులు ఏబీవీపీ నాయకులతో కలిసి పాఠశాల గేట్ ముందు ధర్నాకు దిగారు. నాసిరకం బియ్యంతో అన్నం వండి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఏజెన్సీని తొలగించాలని విద్యార్థి నాయకుడు వినయ్ డిమాండ్ చేశారు. పాఠశాలలో మెనూ పాటించడం లేదని విద్యాశాఖ అధికారులకు తెలిపినా చర్యలు తీసుకోకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నేడు.కృష్ణా.మండలంలో.కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.కార్యక్రమనీకి మంత్రివర్యులు వాకిటి శ్రీహరి రాక

నివాన్ న్యూన్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు నమస్కరిస్తూ తెలియజేయునది ఏమన మధ్యాహ్నం 12:30 గంటలకు కృష్ణ మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయుటకు తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు , మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి రానున్నారు , కార్యక్రమం హిందూపూర్ – కున్సి యాద్గిర్ రోడ్ మార్గ మధ్యలో గల బసవేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించునైనది , కావున ఇట్టి కార్యక్రమానికి మండల ప్రజలు లబ్ధిదారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , యువజన కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ. నాయకులు కార్యకర్తలు, ప్రింట్ ఎలక్ట్రానిక్ / డిజిటల్ మీడియా



సభ్యులందరూ పాల్గొనాలని కోరుతున్నాము. తేదీ : 17-10-2025 సమయం : మధ్యాహ్నం 12:30 గం.లకు వేదిక : బసవేశ్వర ఫంక్షన్ హాల్ , హిందూపూర్ యాద్.గిరి రోడ్ నోట్ : కృష్ణ రైతు వేదిక లో ఎన్ఆర్ఈజీఎస్. ఆడిట్ ఉన్నందున బసవేశ్వర ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. మీ రాజప్ప గౌడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు. షేక్ సర్ఫరాజ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

# ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించాలి.

సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు. మండలం బిజ్వార్ గ్రామం.ఉపాధి హామీ కూలీలకు మే నెల నుంచి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే కూలీలకు వేతనాలు చెల్లించాలని సామాజిక కార్యకర్త మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం ఆయన మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో క్షేత్రస్థాయిలో రహదారి పక్కన పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు మే నెల నుంచి ఇప్పటివరకు కూలీ డబ్బులు విడుదల చేయలేదని తక్షణమే కూలీలకు పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరారు. మండు వేసవిలో సైతం కూలీపనులు చేశారని తెలిపారు.రెక్కాడితే కానీ డొక్కాడని కూలీలకు ప్రభుత్వాలు నెలల తరబడి కూలీ ఇవ్వకుండా ఉంటే వారి జీవనం ఎలా కొనసాగుతుందని ప్రశ్నించారు.కేవలం బిజ్వార్ గ్రామ ఉపాధి హామీ కూలీలకు మాత్రమే పెండింగ్ లో లేవని జిల్లావ్యాప్తంగా ఉపాధి కూలీలకు వేతనాలు పెండింగ్ ఉండడంతో పస్తులు ఉంటూ పూట గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రోజు కూలి రూ.250 నుంచి 300 వరకు మాత్రమే పడుతుందని,రోజు కూలి రూ.600 రావడంలేదని ఆయన తెలిపారు.తక్షణమే ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.మీదిగేరి తాయప్ప,పూజారి నరసింహ,కేశవులు తోపాటు కూలీలు పాల్గొన్నారు.

# తిరువూరులో రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ

## జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన రెవెన్యూ డివిజన్ అధికారి కే.మాధురి!



నివాస్ న్యూస్:అక్టోబర్,17 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా తిరువూరులో రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్-అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన రెవెన్యూ డివిజన్ అధికారి-కే.మాధు ఈ కార్యక్రమం బైపాస్-వై - జంక్షన్ నుండి మధిర రోడ్డు వరకు కొనసాగిన ర్యాలీ ఈ సందర్భంగా రవాణా మరియు లాజిస్టిక్స్ రంగానికి సూపర్ గిఫ్ట్ గా ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిందని. వాహనాల కొనుగోలు మరియు నిర్వహణ ఖర్చు తగ్గిందనీ, సులభమైన పన్ను అమలు చేసిందని రెవెన్యూ అధికారి కే.మాధురి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నిర్మల,కమిషనర్ మనోజ, ఎంపీడీవో రవిబాబు,రవాణా శాఖ అధికారులు శివరాం గౌడ్,వర్మ మున్సిపల్ అధికారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17,18 తేదీలలో బాల,బాలికలు డివిజనల్ స్థాయి గిరిజన క్రీడా పోటీలు పీఓ బి రాహుల్ ఐఎఎస్

నివాస్ న్యూస్ భద్రాచలం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో మరియు వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులను ఈ నెలలో జరిగే డివిజన స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనేలా సంబంధిత హెచ్ఎం,వార్డెన్, పిడి,పీఈటీలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన క్రీడల ఎంపిక పోటీలు ఐటీడీఏ భద్రాచలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి పరిధిలో ఉన్న ఆశ్రమ ఉన్నత పాఠశాలలు,వసతి గృహాలలో చదువుతున్న బాల, బాలికలు డివిజనల్ స్థాయి గిరిజన క్రీడా పోటీలు జిల్లాలో దుమ్ముగూడెం,మణుగూరు, దమ్మపేట, పాల్వంచ, ఇల్లందు 5 డివిజనులుగా విభజించడం జరిగినందున ఈ డివిజనల్ స్థాయి క్రీడా ఎంపికలు ఆయా కేంద్రాల్లో ఈనెల 17, 18 తేదీలలో నిర్వహించబడతాయని, సంబంధిత పిడి,పీఈటీలు విద్యార్థిని విద్యార్థులను చాలా బాధ్యతలు క్రీడలు జరిగే సెంటర్లకు తీసుకొని వచ్చి తప్పనిసరిగా వారికి ఇష్టమైన క్రీడలలో పాల్గొనేలా చేసి ఈ క్రీడా ఎంపికలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# 1500 లంచం కేసులో 13 ఏళ్ల విచారణ ఏసీబీ కోర్టు ఏమి తీర్పు ఇచ్చారు అంటే!

ఎన్.టి.ఆర్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 16 అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ అధికారికి విజయవాడ ఏసీబీ కోర్టు తగిన శిక్ష విధించింది. 13 ఏళ్ల పాటు విచారణ కోర్టు తుది తీర్పు వెలువరించింది. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పటమట చెందిన కె. వెంకట నాగ బాబు ఏసీ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ లో ఏసీ, కూలర్ రిపేర్ చేసినందుకు బిల్లులు ప్రాసెస్ చేసేందుకు ప్రభుత్వ జనరల్ హాస్పటల్ సిబ్బంది లంచం డిమాండ్ చేశారు. దీంతో అతను అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించారు. బిల్లుల మొత్తం మంజూరు చేసేందుకు జీజీహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ (అడ్మిన్) టి.శంకరరావు రూ. 1500 లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఏసీ మెకానిక్ నాగబాబు విజయవాడ రెంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో 2013లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు ఏసీబీ అధికారులు. 20-03-2013 నాడు రూ.1500 లంచం తీసుకుంటున్న సమయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేసి విజయవాడ లోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసును సుదీర్ఘంగా విచారించిన ఏసీబీ కోర్టు.. లంచం తీసుకున్నందుకు ప్రభుత్వ ఆసుపత్రి



అసిస్టెంట్ డైరెక్టర్ (అడ్మిన్) శంకరరావుకు 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 6,000 జరిమానాగా విధించింది. రూ. 1500 కోసం అత్యాశకు పోయి కేసులో ఇరుక్కుని జైలు శిక్ష పడటంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచగొండిలకు ఇదొక హెచ్చరిక అంటున్నారు

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ముందంజలో లయన్స్ క్లబ్:అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్

నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి(హేమశ్రీ)

ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ప్రథమ స్థానంలో కొనసాగుతోందని క్లబ్ అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో డబుల్ గ్యాస్ స్టవ్,సిలిండర్‌ను సీనియర్ లయన్ సభ్యుడు మొరిశెట్టి మోహన్‌రావు అందజేయడం హర్షణీయమని ఆయన అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఎల్లప్పుడూ పాఠశాలలకు తోడ్పాటును అందిస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులు, పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సీనియర్ లయన్ కోనేరు పూర్ణచందర్రావు, సభ్యులు కూర శ్రీధర్,కోయాడ నగేష్,శ్రీశైలం,జయకుమార్, శ్రీధర్‌రావు,నరసింహారావు, హెచ్




ఎం కొండలరావు, ఉపాధ్యాయ సిబ్బంది మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనసాగింపుతో ఎపి నెం.1 కావడం గ్యారంటీ

**మోడీజీ 3సార్లు ప్రధాని కాబట్టే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**
**జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్రప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి**
**ఆంధ్రప్రదేశ్ కు అన్నివిధాలా ప్రధాని మోడీ సహకారం**
**డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ తో ఎపిలో అభివృద్ధి పరుగులు**
**కర్నూలు సూపర్ జీఎస్ టి సూపర్ సేవింగ్స్ సభలో మంత్రి లోకేష్**

కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 16

కర్నూలు ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోడీజీకి అపారమైన ప్రేమ. 16నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ 1 కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం – అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ 1 కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ప్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటిష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి , ముత్తుకూరు గౌడప్ప జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు.

సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించారు. ట్యాక్స్ తగ్గడం వలన ఒక్కో పేద, మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 15 వేలు మిగులుతుంది. జిఎస్టి తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని నమో అన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు పై జీఎస్టీ తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన నమో కి పండగ. పేద ప్రజల ఆనందమే మన నమో కి పండగ. పేదరికం లేని దేశమే మన నమో కల. జిఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్న తరువాత మన ఫైనాన్స్ మంత్రి కేశవ్ వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబు కి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు ... పేద ప్రజలకు 8 వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని సిఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు గారు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.

కేంద్రం లో మన నమో ... రాష్ట్రంలో మన సిబిఎన్. ఇది డబుల్ ఇంజిన్




సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కు ను కాపాడుకున్నాం. విశాఖ లో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రం లో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు వాళ్లు మాకు మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే మన ముఖ్యమంత్రి ప్రధానిని కలిసి చెప్పిన వెంటనే ఆయన దానికి అంగీకరించారు. నమో సహకారం వల్లే భారత్ లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ , డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్.

నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత దేశానికి ప్రధానిగా నమో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. కష్టపడి పనిచేయడానికి ప్రత్యామ్నాయం లేదు. 25 ఏళ్లు అధికారంలో ఉన్నా మన నమో మొదటి రోజు ఎంత కష్టపడ్డారో ఇప్పటికీ అంతే హార్డ్ వర్క్ చేస్తూనే ఉన్నారు. గుజరాత్ ను పవర్ ఫుల్ స్టేట్ గా మార్చారు. ఇప్పుడు భారత దేశాన్ని సూపర్ పవర్ గా మారుస్తున్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పెహల్గావ్ లో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆ నమ్మకమే దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ఢిల్లీ హైకోర్టు వర్చువల్ విచారణ.. కెమెరా ఆన్‌లో ఉండగానే మహిళకు లాయర్ ముద్దు..!

**న్యాయమూర్తి రాకముందే ఘటన!**
**లాయర్ తీరుపై నెటిజన్ల నుంచి తీవ్ర ఆగ్రహం**
**వృత్తిగత ప్రవర్తనపై వెల్లువెత్తుతున్న విమర్శలు**

నివాస్ న్యూస్ ప్రతినిధి

ఢిల్లీ . న్యాయస్థానంలో వృత్తిగత హుందాతనాన్ని ప్రదర్శించాల్సిన ఓ న్యాయవాది అనుచితంగా ప్రవర్తించిన ఘటన తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఢిల్లీ హైకోర్టులో ఓ కేసు వర్చువల్ విచారణ సందర్భంగా కెమెరా ఆన్‌లో ఉండగానే ఆయన ఓ మహిళను ముద్దుపెట్టుకోవడం కలకలం రేపింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, సదరు లాయర్ తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఆన్‌లైన్ విచారణ కోసం అందరూ లాగిన్ అయి న్యాయమూర్తి రాక కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. కోర్టు దుస్తుల్లో ఉన్న ఆ లాయర్, తన కెమెరాకు కొద్దిగా పక్కకు కూర్చుని ఉన్నారు. ఆ సమయంలో ఆయన ముందు నిల్చుని ఉన్న చీర కట్టుకున్న మహిళ చేతిని పట్టుకుని దగ్గరకు లాగారు. ఆమె కాస్త వెనక్కి తగ్గేందుకు ప్రయత్నించినా, ఆయన ఆమెకు ముద్దుపెట్టడం వీడియోలో స్పష్టంగా రికార్డయింది. ఈ వీడియోలో ఉన్న లాయర్, మహిళ ఎవరనే వివరాలు ఇంకా తెలియరాలేదు. అయితే, ఈ వీడియో ప్రామాణికతను తాము ధృవీకరించలేమని కొన్ని జాతీయ మీడియా సంస్థలు నివేదించాయి. ఈ వీడియో బయటకు




రావడంతో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “ఇది చాలా సిగ్గుచేటు” అని ఒకరు వ్యాఖ్యానించగా, “న్యాయవ్యవస్థ పవిత్రతను దెబ్బతీసే చర్య” అని మరికొందరు అభిప్రాయపడ్డారు. “న్యాయం గుడ్డిది కావచ్చు, కానీ ఇప్పుడు కెమెరాలో బందీ అయింది” అంటూ కొందరు వ్యంగ్యంగా స్పందించారు. వృత్తిగత నియమావళిని ఉల్లంఘించిన లాయర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన న్యాయవాదుల ప్రవర్తన, వర్చువల్ విచారణల పర్యవేక్షణపై కొత్త చర్చకు దారితీసింది.

# గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

నివాస్ న్యూస్ కిన్నెరసాని రూరల్ (ప్రతినిధి హేమ శ్రీ)

జిల్లాలో గిరిజన విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం పాల్వంచలోని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల (బాలుర) ను సందర్శించిన ఆయన, పాఠశాల విద్యా కార్యక్రమాలు, వసతుల పరిస్థితి, విద్యార్థుల సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్ నుండి విద్యార్థుల హాజరు, వసతి గృహాలు, భోజనశాల, క్రీడా వసతులు మరియు అవసరమైన మౌలిక సదుపాయాలపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న భూమిని సద్వినియోగం చేసుకుని కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు స్వయంగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించడం ద్వారా పర్యావరణ స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కిచెన్ గార్డెన్ ద్వారా పాఠశాల భోజనశాలకు తాజా కూరగాయలు లభిస్తాయని చెప్పారు. పాఠశాల పరిసర భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా పాఠశాల మైదానాన్ని ఆటల కోసం అభివృద్ధి చేయాలని, విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసే దిశగా తగిన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్శన సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తరఫున విద్యార్థులకు టేబుల్ టెన్నిస్ టేబుల్, ఆట సామాగ్రి, క్రీడా పరికరాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ స్వయంగా టేబుల్ టెన్నిస్ ఆడి విద్యార్థులను



ఉత్సాహపరిచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ అవగాహన వంటి అంశాల్లో కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. పాఠశాలలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా మారాలి” అని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గురుకుల విద్యా విధానం గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తును మారుస్తోందని, జిల్లా యంత్రాంగం విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన ప్రతి సదుపాయం కల్పించేందుకు కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం%–%భద్రాద్రి రీజినల్ కోఆర్డినేటర్ అరుణ కుమారి, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని ఫోన్ చేసిన మీనాక్షి నటరాజన్



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16

మరికాసేపట్లో ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తో భేటీ కానున్న మంత్రి కొండా సురేఖ ఇప్పటికే మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి కొండా సురేఖతో భేటీ అయిన సుమంత్ సతీమణి మనీషా

# నవంబర్ 2 నుంచి లండన్లో పర్యటించనున్న ఏపీ సీఎం చంద్రబాబు




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16

ఏపీ సీఎం చంద్రబాబు నవంబర్ 2 నుంచి 5 వరకు బ్రిటన్ రాజధాని లండన్లో పర్యటించనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. నవంబర్ 14, 15న విశాఖలో భాగస్వామ్య సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు రావాలని లండన్లోని పారిశ్రామికవేత్తల్ని సీఎం కోరనున్నారు. అక్టోబర్ 22 నుంచి 24వ వరకు సీఎం దుబాయ్, అబుదాబి, UAE లో పర్యటించి, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం.



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16

మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినెట్ ఆమోదం. జయశంకర్ వర్సిటీకి అనుబంధంగా మూడు కొత్త వ్యవసాయ కళాశాలలు.

# గూగుల్ పెట్టుబడులు పొరుగు వారికి సెగ తగులుతోందిలోకేశ్



అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 16

అమరావతివిశాఖలో గూగుల్ పెట్టుబడులపై మంత్రి నారా లోకేశ్ ‘ఎక్స్’లో ఆసక్తికర పోస్టు చేశారు. “ఆంధ్రా పెట్టుబడులకు కారం ఎక్కువే. ఏపీ వంటకాలు ఘాటు ఎక్కువని అంటారు. మన పెట్టుబడులు కూడా అలాగే ఉన్నాయి. కొంత మంది పొరుగువారికి ఇప్పటికే ఆ సెగ తగులుతోంది” అని పేర్కొన్నారు.

# పోషణ లోపం లేని ఊరుగా తీర్చిదిద్దుకుందాం : సిడిపిఓ పద్మశ్రీ

**పోషణ్ అభియన్ పోషణ మాసంలో.. ఆరోగ్య తెలంగాణ.**
**ఆరోగ్యమే మన సమాజానికి రక్షణ కవచం**

నివాస్ న్యూస్ కొత్తగూడెం

పోషణ్ అభియన్ పోషణ మాసంలో భాగంగా, “సరైన పోషణ,ఆరోగ్య తెలంగాణ” అనే నినాదంతో రామవరం కార్మిక భవనంలో పోషణ మాసోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సిడిపిఓ పద్మశ్రీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..పోషణ లోపం ఏ ఊరులోనూ కనిపించకూడదని, తల్లి,బిడ్డల ఆరోగ్యమే మన సమాజానికి రక్షణ కవచమని అన్నారు. తక్కువ ఖర్చుతో లభించే మొలకెత్తిన గింజలు, చిరుధాన్యాలు,కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తల్లులు, బాలింతలు ప్రతి నెలా తమ బరువు పెరుగుదలపై శ్రద్ధ చూపాలని, రక్తపరిమాణం 11 నుండి 12 శాతం పెరిగేలా ఆహారంలో మార్పులు చేసుకోవాలని సూచించారు. పప్పు దినుసులు, పాలు, గుడ్లు, పోషకాహారం అంగన్వాడి కేంద్రాల్లో తినే అలవాటు చేసుకోవాలన్నారు. కిశోర బాలికలు రోజుకు ఒక పల్లి చిక్కీ మాత్రమే తినాలి, వాటి ప్రభావం రక్తపరిమాణం పెరుగుదలపై చూపే మార్పులను అంగన్వాడి సిబ్బంది గమనించాలని చెప్పారు.బాల్య వివాహాలను అరికట్టడం, పిల్లలు ఎత్తుకు తగ్గ బరువుతో ఆరోగ్యంగా ఎదగడం మనందరి బాధ్యత




అన్నారు.ప్రతి నెల 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు పిల్లల బరువులను నమోదు చేయాలని, తల్లులు ఆరోగ్యపరమైన ప్రతిజ్ఞ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామవరం అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, తల్లులు, పిల్లలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# పునర్నిర్మాణం అంత ఈజీ కాదు

గాజా : ఇజ్రాయిల్ మారణహోమం కారణంగా చెట్టుకొకరు పుట్టకొకరుగా చెల్లాచెదురై ఇతర ప్రాంతాల్లో తలదాచుకుంటున్న వేలాది మంది గాజా వాసులు కాల్పుల విరమణ తర్వాత తిరిగి స్వస్థలాలకు చేరుకుంటున్నారు. కానీ అక్కడి దృశ్యాలు వారిని కలచివేస్తున్నాయి. జనావాసాలన్నీ ఇజ్రాయిల్ దాడిలో ఎప్పుడో నేలమట్టమయ్యాయి. ఇప్పుడక్కడ శిథిలాలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. సర్వం కోల్పోయిన బాధితులకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం, వ్యాపారాలను తిరిగి ప్రారంభించడం, మూతపడిన సంస్థలను తెరవడం, జనజీవనాన్ని గాడిలో పెట్టడంఈ పనులు అంత తేలికగా పూర్తయ్యేవి కావు. గాజాలో ఇజ్రాయిల్ సాగించిన విధ్వంసం కారణంగా 70 బిలియన డాలర్ల నష్టం జరిగిందని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది.

శిథిలాల కుప్పలు

గాజా ప్రాంతంలో 84 శాతం మేర విధ్వంసం జరిగిందని పాలస్తీనియన్ల కోసం ఐరాస చేపట్టిన అభివృద్ధి కార్యక్రమానికి ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరిస్తున్న జాకో సిల్లియర్స్ చెప్పారు. గాజా సిటీ వంటి కొన్ని ప్రాంతాల్లో దీని స్థాయి 92 శాతం వరకూ ఉంది. ఇప్పుడు అక్కడ ఎక్కడ చూసినా శిథిలాలే కన్పిస్తున్నాయి. గాజాలో 60 మిలియన్ టన్నుల శిథిలాలు పేరుకుపోయాయని ఓ అంచనా. పునర్నిర్మాణ పనులు చేపట్టాలంటే ముందుగా యుద్ధం మిగిల్చిన శిథిలాల కుప్పలను తొలగించాల్సి ఉంటుంది. దారుణమేమంటే ఈ శిథిలాలలో ఆవాసాల అవశేషాలే కాదుమానవ కళేబరాలు, పేలని బాంబులు కూడా ఉన్నాయి.

# కొండవీడు కోటలో ట్రెక్కింగ్, బోటింగ్‌పై దృష్టి

పల్నాడు జిల్లా : రాష్ట్ర రాజధాని అమరావతికి అతి సమీపంలోని పర్యాటక ప్రాంతమైన కొండవీడు కోటను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. కోట అభివృద్ధికి అటవీ శాఖ, పర్యాటక శాఖల నుంచి అనుమతులు, నిధులు కోరుతున్నామని, పరిశ్రమల సీఎస్సార్ నిధులను ఉపయోగించుకునే అవకాశాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. కొండవీడు కోటను జిల్లా కలెక్టర్ గురువారం సందర్శించారు. కోటకు చేరుకునే ఘాటు రోడ్డు అద్భుతంగా ఉందని, ఘాటు రోడ్డును ప్రధాన రహదారులతో కలిపే రోడ్డు మార్గం మరమ్మతులను త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. కాయకింగ్, ట్రెక్కింగ్, బోటింగ్ కోసం వస్తున్న పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించాలన్నారు. వీటితో పాటూ నైట్ క్యాంపింగ్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. కోటప్పకొండ పాత కోటయ్య గుడికి 6 నెలల్లో మెట్ల దారి ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు. కోటప్పకొండను సందర్శించిన సందర్భంగా ఎకో పార్కు, చిల్డ్రన్స్ పార్కు, నగరవనాలను పరిశీలించారు.

# అలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేస్తే కఠిన చర్యలు యూట్యూబర్లకు సజ్జనార్ వార్నింగ్

**సోషల్ మీడియా ఛానళ్లకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వార్నింగ్**

**సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారులను బలిపెట్టవద్దని వ్యాఖ్య**

**పిల్లలతో అనుచిత కంటెంట్ చేయించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక లైక్స్, వ్యూస్ మాయలో పడి విలువలను మర్చిపోతే ఎలా?**

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16

యూట్యూబ్ ఛానళ్లపై హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. లైక్స్, వ్యూస్ మాయలో పడి విలువలను మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సామాజిక మాధ్యమాల్లో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవితను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వీసీ సజ్జనార్ పోస్ట్ పెట్టారు.

చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్?ను చేస్తూ, సభ్య సమాజానికి ఏం మెసేజ్? ఇస్తున్నారు? చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదపడండి. అంతేకానీ ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించే పనులు చేయొద్దు. గుర్తు పెట్టుకోండి. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు, చట్టరీత్యా నేరం కూడా."....ఎక్స్‌లో సీపీ సజ్జనార్

చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్?ను చేయడం లాంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమేనని సీపీ సజ్జనార్? ఎక్స్?లో పేర్కొన్నారు. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం, వారిని వేధించడం కిందికే వస్తుందని తెలిపారు.

అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం : మైనర్లతో ఈ తరహా కంటెంట్?ను చేసే వారి పట్ల పోలీస్ శాఖ చాలా కఠినంగా వ్యవహరిస్తుందని సీపీ సజ్జనార్ 'ఎక్స్'లో తెలిపారు. అలాంటి వాటికి సంబంధించిన బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందన్నారు. తక్షణమే వీటిని తొలగించకున్నా, భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఇలాంటి వీడియోలపై వెంటనే రిపోర్ట్ చేయండి :

సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే రిపోర్టు చేయాలని యూజర్లను కోరారు. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ, నేషనల్? సైబర్ క్రైమ్ పోర్టల్ (cybercrime.gov.in) లో ఫిర్యాదు చేయొచ్చన్నారు. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం మాత్రమే కాదు, వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా మీ



బాధ్యతే అనే విషయం మరిచిపోవద్దని సజ్జనార్ పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో సోషల్? మీడియా వినియోగం క్రమంగా పెరిగింది. ఈ క్రమంలోనే కొంతమంది ఎక్కువ వ్యూస్?, లైక్స్? రావడం కోసం మైనర్లతో ఇంటర్వ్యూలు చేస్తున్నారు. అలాంటి వాటివల్ల మైనర్లపై చెడు ప్రభావం కలిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే సీపీ సజ్జనార్? యూట్యూబ్? ఛానళ్లను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అనుచిత వీడియోలు చేసే వారిపై కఠిన చర్యలకు కూడా వెనకాడమని ఆయన హెచ్చరించారు.

ఇటీవలే స్పష్టంగా చెప్పిన సీపీ సజ్జనార్ :

హైదరాబాద్ నూతన కమిషనర్‌గా వీసీ సజ్జనార్ ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు అరికట్టడంతో పాటు మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ఆయన ఇదివరకే స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగానే తాజాగా యూట్యూబ్? ఛానళ్లకు సజ్జనార్ వార్నింగ్? ఇవ్వడం విశేషం. మరోవైపు బెట్టింగ్ భూతంపై కూడా సజ్జనార్? పోరాడుతున్నారు. ఆన్?లైన్? బెట్టింగ్? వల్ల వచ్చే అనర్థాలపై ఇప్పటికే ఆయన ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

# వసంత శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా మంత్రి సీతక్క దగ్గర ఆశీర్వాదం

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 16 రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా రాష్ట్ర మంత్రి సీతక్క దగ్గర ఆశీర్వాదం తీసుకున్న వసంత శ్రీనివాస్ మీరు కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు చేస్తున్న సేవలను మంత్రి సీతక్క అభినందించారు మీ నిబద్ధత,నాయకత్వం యువతకు, అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు మీ ఆశీస్సులు నాకు ఎల్లప్పుడూ ఉండాలని,మంత్రి సీతక్క కి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్



బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్,మండల అధ్యక్షుడు చిటమట రఘు, రాష్ట్ర,జిల్లా,మండల, గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు

# డబ్బులు ఇవ్వాలని డెక్కన్ సిమెంట్స్ కంపెనీ వారిని పాయింట్ బ్లాంక్ లో గన్ పెట్టి బెదిరించిన కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 16 రేవంత్ రెడ్డి సన్నిహితుడు రోహిన్ రెడ్డి ఆఫీసులో డబ్బుల కోసం గన్ పెట్టి బెదిరింపులు హుజూర్ నగర్ నియోజకవర్గంలో డెక్కన్ సిమెంట్స్ కంపెనీ వారిని డబ్బుల ఇవ్వాలని గన్ పెట్టి బెదిరించిన మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ ఫిర్యాదు చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఓఎస్డీ సుమంత్ ను ఇంట్లో దాచిపెట్టిన కొండా సురేఖ, కూతురు సుస్మిత సుమంత్ ను అరెస్ట్ చేసేందుకు కొండా సురేఖ, సుష్మిత ఇంటికి వచ్చిన టాస్క్ ఫోర్స్ పోలీసులు టాస్క్ ఫోర్స్ పోలీసులను అడ్డుకున్న



కొండా సురేఖ కూతురు సుష్మిత.

# ఒకే హెలికాప్టర్‌లో శ్రీశైలం వెళ్లిన మోదీ, చంద్రబాబు, పవన్



కర్నూల్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16

ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ శ్రీశైలం బయల్దేరారు.

# పాల్వంచ జోన్ స్థాయి గిరిజన క్రీడలు 17నుండి ప్రారంభం

**అన్ని ఏర్పాట్లు పూర్తి : హెచ్ ఎం. యన్.చందు, పి డి బాల సుబ్రహ్మణ్యం**




నివాస్ న్యూస్ కిన్నెరసాని రూరల్ (రిపోర్టర్ హేమశ్రీ)

గిరిజన విద్యాశాఖ ఆధ్వర్యంలో పాల్వంచ జోన్ స్థాయి గిరిజన క్రీడలు ఈ నెల 17వ తేదీ నుంచి 18వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని ప్రభుత్వ గిరిజన మోడల్ క్రీడా పాఠశాలలో జరుగనున్నాయి. ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఎఎస్ ఆదేశాల మేరకు పాల్వంచ విభాగ స్థాయి గిరిజన క్రీడలు కిన్నెరసాని వేదికగా నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు చందు ఫిజికల్ డైరెక్టర్ ఎస్. బాలసుబ్రమణ్యం తెలిపారు. ఈ క్రీడలలో ఏహెచ్ఎస్ పాల్వంచ,ఏహెచ్ఎస్ రేగళ్ల తండా,ఏజీహెచ్ఎస్ పాల్వంచ,ఏజీహెచ్ఎస్ ఉల్వనూర్,ఏజీహెచ్ఎస్. పి.ఎన్. పురం,ఎంఫిహెచ్ఎస్ హాస్టల్ కొత్తగూడెం,పిఎం హెచ్ఎస్ హాస్టల్ పాల్వంచ పాఠశాలల విద్యార్థులు పాల్గొననున్నారు. విద్యార్థులు తప్పనిసరిగా చదువు ధృవపత్రం,ఆధార్ కార్డు,పెన్ నంబర్ తీసుకుని రావాలని సూచించారు. అండర్-14 విభాగంలో పాల్గొనేవారు 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు చదువుతూ ఉండి 01-01-2012 తర్వాత జన్మించి ఉండాలి. అండర్-17 విభాగంలో పాల్గొనేవారు 9వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతూ ఉండి 01-01-2009 తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు. మొదటి రోజు అండర్14-17 బాలుర క్రీడలు,రెండవ రోజు (అండర్14,17 బాలికల క్రీడలు జరుగనున్నాయి.విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు కిన్నెరసాని క్రీడా పాఠశాలకు హాజరుకావాలని నిర్వాహకులు సూచించారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

హైదరాబాద్ నివాస్ న్యూస్




అక్టోబర్ 16 హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోపై దాఖలైన పిటిషన్?ను కొట్టివేసింది సుప్రీంకోర్టు.బి హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. 2025, అక్టోబర్ 16వ తేదీన ఈ పిటీషన్?పై విచారణ చేసిన సుప్రీంకోర్టు దాన్ని డిస్మస్ చేసింది. హైకోర్టులో కేసు పెండింగ్?లో ఉన్నందునా పిటిషన్?ను విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. పాత రిజర్వేషన్లపై ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. హైకోర్టులో తదుపరి విచారణ కొనసాగుతుందని స్పష్టం చేసింది. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 9ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ జీవోపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2025, అక్టోబర్ 13న అర్ధరాత్రి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసింది.బి ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన బెంచ్ గురువారం (అక్టోబర్ 16) విచారణ చేపట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రక్రియ పూర్తిగా చట్టబద్ధంగా, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు తగ్గట్టుగా శాస్త్రీయంగా జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు.బి కులగణన సర్వేలో బీసీల జనాభా 57.6 శాతం ఉన్నట్టు తేలిందని, దాని ఆధారంగా 42% రిజర్వేషన్లు కల్పించాలని కమిషన్ సిఫార్సులు చేసిందని.. బీసీ కమిషన్ సిఫార్సుల మేరకే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించామని కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. తెలంగాణ ప్రభుత్వ వాదనలతో ఏకీభవించకుండా పిటిషన్?ను కొట్టివేసింది. హైకోర్టులో కేసు పెండింగ్?లో ఉన్నందునా పిటిషన్?ను విచారణకు స్వీకరించలేమని.. అక్కడే తేల్చుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. పాత రిజర్వేషన్లపై ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. హైకోర్టులో తదుపరి విచారణ కొనసాగుతుందని స్పష్టం చేసింది.బి

# సురేఖ అంశంపై పీసీసీ చీఫ్ రియాక్షన్!



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16

మంత్రి కొండా సురేఖ అంశంపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కమ్యూనికేషన్ లోపం కారణంగానే ఇలా జరిగిందన్నారు. ఈ విషయంపై సాయంత్రంలోగా క్లారిటీ వస్తుందన్నారు.

# కార్పొరేషన్ తీర్మానాల రద్దు అధికారం కమిషనర్‌కు లేదు

అమరావతి : కడప మాజీ మేయర్ సురేష్ బాబు సారథ్యంలోని మున్సిపల్ కార్పొరేషన్ చేసిన తీర్మానాలను కమిషనర్ రద్దు చేసే అధికారం లేదని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ కడప టిడిపి ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవరెడ్డి వేసిన అప్పీల్‌ను డివిజన్ బెంచ్ కొట్టివేసింది. కార్పొరేషన్ చేసిన తీర్మానాలను రద్దు చేసే అధికార పరిధి మునిసిపల్ కమిషనర్‌కు ఉండదన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులను సమర్థించింది. కార్పొరేషన్ తీర్మానాలపై రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకునేందుకు అధికారం ఉందని చెప్పింది. గత జూన్ 20న చేసిన కార్పొరేషన్ చేసిన తీర్మానాలను రద్దు చేస్తూ మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ అమలును నిలిపివేస్తూ సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు ఏమీ లేదని చెప్పింది. కార్పొరేషన్ తీర్మానాలపై అభ్యంతరాలుంటే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లొచ్చని చెప్పింది. లేదా రాష్ట్ర ప్రభుత్వం సుమోటోగా స్పందించవచ్చని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందన్‌రావు డివిజన్ బెంచ్ గురువారం తీర్పు చెప్పింది. కార్పొరేషన్ సర్వసభ్య సమావేశ నిర్వహణ తేదీని చెప్పాలని జూన్ 30, జూలై 1న కమిషనర్ జారీ చేసిన నోటీసును కడప మేయర్ సురేష్ బాబు హైకోర్టులో సవాలు చేశారు.

# తారాస్థాయికి చేరిన పర్సంటేజీల వ్యవహారం

**కొండా సురేఖకు మరో షాక్ ఇచ్చిన ప్రభుత్వం**



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16

ఆర్అండ్‌బీకి మేడారం జాతర పనులు.. రికార్డులు అప్పగించాలని మంత్రి కొండా సురేఖకి చెందిన దేవాదాయశాఖకు ఆదేశం మేడారం జాతర పనులను రోడ్లు-భవనాల శాఖకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం టెండర్ల విషయంలో మంత్రుల మధ్య కొట్లాటతో ఈ నిర్ణయం ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాలు జారీ..


# ఏ సి బి కి పట్టుబడ్డ అమలాపురం తహసిల్దార్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16

ఎమ్మార్వో అశోక్ బుధవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఒక భూమి సర్వేకు సంబంధించి ఎమ్మార్వో రూ లక్ష డిమాండ్ చేశారు. చివరికి రూ 50 వేలకు కుదుర్చుకున్నారు. ఆ సొమ్ము ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారు సోదా చేసి రూ 50 వేలతో పాటుగా లెక్కల్లో చూపించకుండా వున్నా నగదు రూ 5,88,500 లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో డేటా ఎంట్రీ ఆపరేటర్ ను కూడా అదుపులోకి తీసుకున్నారు.

## పదేండ్లలో కేసీఆర్‌కు చేతకానిది ఏడాదిన్నరలోనే చేసి చూపించాడు రేవంతన్న




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16**

గ్రూప్ 4 అభ్యర్థులు కొలువులెక్కారు, గ్రూప్ 1 అభ్యర్థులు అపాయింట్‌మెంట్స్ అందుకున్నారు, 2 రోజుల్లో గ్రూప్ 2 అభ్యర్థులకు అపాయింట్‌మెంట్స్ అందనున్నాయి, గ్రూప్ 3 నియామకాలు చివరి దశకు వచ్చాయి....

## మేడారం జాతరను విజయవంతంగా జరిపిస్తాం సీతక్క



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16**

తాను మేడారం సమ్మక్క వారసురాలినని, ఆ తల్లి గోత్రమైన బండారి గోత్రంలోనే తాను జన్మించానని మంత్రి సీతక్క అన్నారు. ములుగులో తో ఆమె మాట్లాడారు. సాంకేతికత లేకపోవడంతోనే జాతర పనులను ఎండోమెంట్ నుంచి ఆర్%డ%బి శాఖకు అప్పగించినట్లు తెలిపారు. వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన మేడారం జాతరను విజయవంతంగా జరిపిస్తామన్నారు. సీఎం రేవంత్ నిత్యం పర్య వేక్షిస్తున్నారని, పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి తమ్ముళ్లు తెలంగాణలో మొత్తం భూములు కబ్జా చేస్తున్నారు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16**

మంచిరేవులలో విలాస్ కట్టుకున్న కొందరు వ్యక్తులు దారి కోసం ఎండోమెంట్ భూమిని అడి. అది ఇస్తే పక్కన ప్రైవేట్ ల్యాండ్ ఇస్తామని అన్నారు ఈ ఫైల్ మీద కొండా సురేఖ సంతకం చేస్తే, జపాన్‌లో ఉన్న రేవంత్ రెడ్డి ఆ ఫైల్‌ను ఆపించాడు ఎందుకంటే రేవంత్ రెడ్డి తమ్ముళ్లు ఆ భూములను కబ్జా చేయాలని చూస్తున్నారు. అందుకే మా అమ్మ సంతకం పెట్టిన ఫైల్‌ను రేవంత్ రెడ్డి ఆపేశాడు – కొండా సురేఖ కూతురు సుస్మిత

## మడకం లక్ష్మి కుటుంబాన్ని ఆదుకుంటాం



**మంగపేట మండలం నివాస్ న్యూస్ అక్టోబర్ 16**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అక్టోబర్ 16 వ తారీకు నాడు అనగా గురువారం రోజున జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు మంగపేట మండలం లోని కమలాపురం గ్రామం (రేగులపల్లి ) గ్రామానికి చెందిన మడకం లక్ష్మి ఇటీవల కాలంనుండి అనారోగ్యం తో బాధ పడుతూ నిన్నటి రోజున స్వర్గస్థులు అవ్వగా విషయం తెలుసుకున్న మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఈ విషయం ను రాష్ట్రమంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా వారి చొరవ తో 5000 రూపాయలు మరియు 50 కేజీ ల బియ్యం ను దశదిన కర్మలకు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేవార సత్యనారాయణ మరియు గూడెం పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు..


## త్వరలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16**

జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా అక్రిడిటేషన్ పాలసీ అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అందేలా పాలసీ రూపకల్పన జర్నలిస్టుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను ఒక కొలిక్కి తీసుకురావాలని అధికారులకు ఆదేశం

## మంత్రి కొండా సురేఖ నివాసం వద్ద భద్రత తొలగింపు



**హన్మకొండ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 16**

హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న కొండా సురేఖ నివాసం వద్ద, మంత్రులకు ఇవ్వాల్సిన కనీస భద్రతతో పాటు ఔట్ పోస్టును కూడా తొలగించిన పోలీసులు..

## తిరువూరు నగర పంచాయతీలో విచ్చల విడిగా జరుగుతున్న మాంస దుకాణాలపై - అధికారులు చర్యలు తీసుకోవాలి

### ప్రజా పక్ష నేత మెహర్ బాబా డిమాండ్స్!



నివాస్ న్యూస్:అక్టోబర్,17 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా తిరువూరు నగర పంచాయతీలో పలుచోట్ల జరుగుతున్న పశు వద మాంస దుకాణాలపై తక్షణమే తిరువూరు నగర పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి అని ప్రజాపక్ష నేత మెహర్ బాబా డిమాండ్ చేశారు. తిరువూరు నగర పంచాయతీలో పలుచోట్ల బక్క చిక్కిన పశువులను లేగదూడలను,ఆవులను,చట్ట విరుద్ధంగా వధిస్తూ. ప్రభుత్వ విధివిధానాలను తుంగలో తొక్కి వారి ఇష్టానుసారంగా అధికారుల,నాయకుల కనుసైగల్లో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. రేపు ఆదివారం నగర పంచాయతీలో జరుగుతున్న అక్రమ మాంస దుకాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో


ఈ అక్రమ వ్యాపారుదారులపైన వారికి సహకరిస్తున్న నగర పంచాయతీ అధికారుల పైన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా వారి దృష్టికి తీసుకుపోతానని ప్రజాపక్ష నేత మెహర్ హెచ్చరించారు.

## గురుకులాలలో సీట్ల భర్తీ

### లక్షెట్టిపేట గురుకులంలో దరఖాస్తుల స్వీకరణ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16**

జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 17 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా లక్షెట్టిపేట (బాలికల) గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమమర్పించాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్, ర్యాంకు ధ్రువీకరణ పత్రాల నకలు ప్రతులు జత పరచాలని సూచించారు. లక్షెట్టిపేట, చెన్నూరు, మందమర్రి, బెల్లంపల్లి (బాలికలు), బెల్లంపల్లి, కాసిపేట, కోటపల్లి, మంచిర్యాల, జైపూర్ (బాలుర) సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్లను ఈ నెల 18న లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి, భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. బాలికల గురుకులాలలోని 6వ తరగతిలో ఎస్ సి 6, ఎస్టి 2, బీసీ 3, జనరల్ 3,




మైనారిటీ 2 సీట్లు ఉన్నాయని, 7వ తరగతిలో బీ సి 5 సీట్లు, 8 వ తరగతిలో ఎస్ సి 4, ఎస్టి 1, బీసీ 10, జనరల్ 6, మైనారిటీ 5, 9వ తరగతి లో ఎస్ సి 3, ఎస్టి 4, బీసీ 4, జనరల్ 5, మైనారిటీ 3 సీట్లు ఉన్నాయని తెలిపారు. బాలుర గురుకులాలలో 5వ తరగతిలో, ఎస్టి 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు, 6వ తరగతిలో ఎస్ సి 9, ఎస్టి 5, జనరల్ 1, మైనారిటీ 6 సీట్లు, 7వ తరగతిలో ఎస్ సి 5 సీట్లు, 8వ తరగతిలో ఎస్ సి 8, బీసీ 8, జనరల్ 6, మైనారిటీ 8, 9వ తరగతి లో ఎస్ సి 11, బీసీ 4, ఓసీ 7, మైనారిటీ 5 సీట్లు ఉన్నాయని తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన తొలగిస్తాం మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 16 హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని నిర్ణయించాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.బి సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు. ఇద్దరు పిల్లలకు మించి సంతానమున్న వారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనను మంత్రివర్గం పునరాలోచన చేసిందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఈ గరిష్ఠ నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఈ నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ సూచనప్రాయంగా అంగీకరించింది అని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో ఏన్మార్ మార్కెట్ యార్డ్‌కు పది ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ తీర్మానం చేసిందని తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయానికి ఇప్పుడున్న చోటనే అదనంగా 7 ఎకరాల భూమిని కేటాయించే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ యూనివర్సిటీ అడ్మిషన్లలో ఇప్పుడు తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతం



పెంచాలని కేబినెట్ తీర్మానం చేసింది అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సారి రికార్డు స్థాయిలో వరి ధాన్యం సాగు అయింది. కేంద్ర సహకరించిన, సహకరించకపోయినా మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తాం. మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తాం. రాష్ట్రంలో మూడు అగ్రికల్చర్ కాలేజీలు ఏర్పాటు చేస్తాం.. ఈ మూడింటిని కొడంగల్, నిజామాబాద్, హుజుర్‌నగర్‌లో ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. మెట్రో సెకండ్ ఫేజ్‌పై కమిటీ ఏర్పాటు చేస్తామని పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీయ రహదారులు, జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, పర్యాటక ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలతో అనుసంధానమయ్యే రహదారులకు సంబంధించి అభివృద్ధి, విస్తరణ పనులు చేపడుతామని మంత్రి పేర్కొన్నారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సంబంధించి రక్షణ శాఖ భూములు వినియోగించుకుంటున్నందున వారికి ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాల భూములను అప్పగిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది అని మంత్రి తెలిపారు. కృష్ణా–వికారాబాద్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హెక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేసింది. మన్ననూర్–శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మొత్తం వ్యయంలో మూడో వంతు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది అని మంత్రి పొంగులేటి తెలిపారు.

## 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండి

న్యూఢిల్లీ బ్యూరో : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన హైకోర్టు స్టేను ఎత్తివేయాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీక రించేందుకు నిరాకరించింది. తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని, మెరిట్స్ ప్రకారమే ముందుకెళ్లాలని హైకోర్టుకు సూచించింది. ప్రభుత్వం పాత రిజర్వేషన్లు (50 శాతం) ఆధారంగా వెళ్లొచ్చని స్పష్టత ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 9ని తీసుకురావడంపై పలువురు సవాల్ చేయగా, తెలంగాణ హైకోర్టు ఈనెల 9న స్టే విధించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను గురువారం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ



రిజర్వేషన్లు నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. అసెంబ్లీలో అన్ని పార్టీలు బిసి రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపాయని చెప్పారు. శాస్త్రీయంగా కుల సర్వే నిర్వహించి, డేటా బేస్ ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయించుకోవచ్చని ఇందిరా సాహ్నీ కేసులో తొమ్మిది మంది జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసిందని తెలిపారు.

## విఎస్ అచ్యుతానందన్ సోదరి అజికుట్టీ కన్నుమూత

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అలప్పుజా : కేరళ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్టు యోధ విఎస్ అచ్యుతానందన్ సోదరి అజికుట్టీ (95) గురువారం తుదిశ్వాస విడిచారు. కొన్ని నెలలుగా వయో సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమె గురువారం తెల్లవారుజామున అలప్పుజా సమీపంలోని పరపూర్‌లోని నివాసంలో కన్నుమూశారు. అచ్యుతానందన్‌కు ఇద్దరు సోదరులు గంగాధరన్, పురుషన్‌లు కాగా, వీరికి అజ్జికుట్టీ ఏకైక సోదరి. సోదరులు ఇప్పటికే మరణించారు. అచ్యుతానందన్ ఈ ఏడాది జులైలో మరణించిన సంగతి తెలిసిందే. ప్రతీ ఏటా ఓనంతో సహా వివిధ సందర్భాల్లో సోదరి ఇంటిని ఆయన సందర్శించేవారు. అఖరిసారిగా 2019లో వచ్చారు.

# వెనక్కి తగ్గని మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16**

తనను, తన కుటుంబాన్ని, తన మనుషులను ఎవరెవరు ఏ రకంగా ఇబ్బందులు పెడుతున్నారు అని వివరంగా ఏఐసీసీ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌కు ఏకరువు పెట్టుకున్న కొండా సురేఖ బీసీ మహిళలను అయిన తనను ఎన్నిరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారో వివరించి వారిపై ఏ చర్యలు తీసుకుంటారో ఏఐసీసీ కి వదిలేసిన సురేఖ

## చైనాను అధిగమించి ప్రపంచంలోనే మూడో శక్తివంతమైన వైమానిక దళంగా అవతరించిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16**

వరల్డ్ డైరెక్టరీ ఆఫ్ మోడరన్ మిలిటరీ ఎయిర్క్రాఫ్ట్ ర్యాంకింగ్స్ ప్రకారం, భారత వైమానిక దళం చైనాను అధిగమించి ప్రపంచంలోనే మూడవ అత్యంత శక్తివంతమైన వైమానిక దళంగా అవతరించింది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన వైమానిక దళం గల దేశంగా యునైటెడ్ స్టేట్స్ నిలిచింది. ఆ తర్వాత రష్యా, భారత్, చైనా, జపాన్, ఇజ్రాయెల్, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్డమ్, దక్షిణ కొరియా, ఇటలీ, ఆస్ట్రేలియా ఉన్నాయి

## రన్నింగ్ ట్రైన్లో మహిళపై అత్యాచారానికి పాల్పడ్డ నిందితుడు తెనాలిలో అరెస్ట్



**తెనాలి నివాస్ న్యూస్ అక్టోబర్ 16**

ఏపీకి చెందిన 35 ఏళ్ల మహిళ రన్నింగ్ ట్రైన్లో అత్యాచారానికి గురైన కేసులో నిందితుడిని రైల్వే పోలీసులు తెనాలిలో పట్టుకున్నారు. అతడిని పల్నాడు జిల్లా లక్కరాజు గార్లపాడుకు చెందిన జొన్నలగడ్డ రాజారావుగా గుర్తించారు. బాధితురాలు చర్లపల్లి వెళ్లేందుకు సోమవారం రాజమండ్రిలో సంత్రగాచి స్పెషల్ రైలు ఎక్కగా, బోగీలో ఒంటరిగా ఉన్న వేళ గుంటూరు-పెదకూరపాడు స్టేషన్ల మధ్య ఆమెను నిందితుడు కత్తితో బెదిరించి రేప్ చేశాడు

## కాసేపట్లో మీడియా ముందుకు మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16**

తన OSD సుమంత్ వివాదంపై, డెక్కన్ సిమెంట్ వివాదంపై స్పందించనున్న కొండా సురేఖ ఇప్పటికే తనకేమీ సంబంధం లేదన్నట్లుగా మాట్లాడిన కొండా మురళి

## బీహార్‌లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

న్యూఢిల్లీ : బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకంపై విపక్ష మహాగఠ్‌బంధన్(ఇండియా బ్లాక్)లో ఇప్పటికీ ఏకాభిప్రాయం కుదరలేదు. ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ పార్టీ 15 మందికి పైగా పేర్లతో తొలి జాబితాను విడుదల చేసింది. తొలి దశ పోలింగ్ నామినేషన్ల స్వీకరణకు రేపే చివరి తేదీ. అయినప్పటికీ మహాగఠ్‌బంధన్‌లో సీట్ల పంపకం కొలిక్కి రాకపోవటం,


## పాన్ కార్డుపై ఉండే 10 అంకెల సంఖ్యకు అర్థం ఏంటి?




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16**

పాన్ కార్డుపై 10 అంకెల ఆల్ఫాన్యూమరికల్ కోడ్ ఉంటుంది. ఇందులో మొదటి 3 లెటర్స్ పాన్ కార్డు సిరీసు సూచిస్తాయి. నాలుగో లెటర్ టాక్స్ పేయర్ కేటగిరీని సూచిస్తుంది. 'P' అని ఉంటే కార్డు ఒక వ్యక్తిది అని, C అని ఉంటే కంపెనీదని అర్థం. ఐదో అక్షరం పాన్ హోల్డర్ చివరి పేరు/ ఇంటి పేరులోని మొదటి అక్షరాన్ని సూచిస్తుంది. తర్వాతి నాలుగు నంబర్లు 0001 నుంచి 9999లోని సంఖ్యలు. చివరి లెటర్ను చెక్ డిజిట్ అంటారు.

## శరీరంలో ఏ లక్షణాలు కనిపిస్తే ఎలాంటి విటమిన్ లోపం ఉందని గుర్తించాలి?




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 16**

కళ్లలో తెల్ల గరుకు మచ్చలు విటమిన్ A లోపాన్ని, మతిమరుపు B1, పెదాల చివర్లలో పగుళ్లు B2 (రైబోఫ్లేవిన్), చర్మ సమస్యలు B3, బలహీనమైన ఎముకలు విటమిన్ D లోపాన్ని సూచిస్తాయని దిల్లీ ఎయిమ్స్ వైద్యురాలు ప్రియాంక తెలిపారు. చేతుల్లో దురదలు విటమిన్ B6, నిలకడ లేని నడక విటమిన్ B12 లేదా E, పాదాల్లో మంటలు B12, చిగుళ్లలో రక్తం విటమిన్ C, చిన్న గాయాలకే అధిక రక్తస్రావం విటమిన్ K లోపానికి సంకేతాలని ఆమె అన్నారుది

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం : ఎమ్మెల్యే



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

శృంగవరపుకోట : తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. గురువారం లక్కవరపుకోట ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవంలో ఆమె మాట్లాడారు. ఆరోగ్యవంతమైన మహిళ.. శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాదని అన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అప్పారావు, ఐసిడిఎస్ పిఓ భాగ్యలక్ష్మి, డాక్టర్ అనిల్ కుమార్, సర్పంచ్ కెర్రు పార్వతి, తదితరులు పాల్గొన్నారు.గజపతినగరం : గజపతినగరంలో ఎన్‌జిఓ భవనంలో పోషణ మాసోత్సవ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి, ఎంపిడిఓ కళ్యాణి మాట్లాడారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. చిరుధాన్యాలు, పోషక పదార్థాలు ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శకుంతల, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

గంట్యాడ : జంగ్ ఫుడ్‌కు దూరంగా ఉండి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ పిఓ ఉమాభారతి అన్నారు. వసాది అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బోనంగి సెక్టార్ సూపర్‌వైజర్ గాయత్రి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి ఆహారపు అలవాటును మార్చుకోవాలని అన్నారు. జంగ్ ఫుడ్ వల్ల అనారోగ్యానికి గురవుతారని అన్నారు జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్యామల సాయి మాట్లాడుతూ గర్భిణులు సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి అలివేలు మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి అవతారం, సూపర్‌వైజరు శాంతిలత, అనురాధ, కృష్ణవేణి, గ్రామ పెద్దలు గణపతి, కె.శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుటుంబానికి మహిళ పునాది

చీపురుపల్లి : ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి పునాదిగా ఉంటుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో 8వ రాష్ట్రీయ పౌష్టికాహార మహోత్సవాల ముగింపు వేడుకలు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి పి.నాగమణి ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతీ మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం శక్తివంతంగా తయారవుతందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇస్తున్న పౌష్టికాహారాన్ని తల్లులు వినియోగించు కోవాలన్నారు. చీపురుపల్లి ప్రాజెక్టు పరిధిలో 16 మిని అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు, వెల్ బేబీ షోలో విజేతలు అయిన పిల్లలకు బహుమతులు ప్రదానం చేసారు. టిడిపి మండల అధ్యక్షులు రౌతు కామునాయుడు, ఆర్‌ఇసియస్ మాజీ చైర్మెన్ దన్నాన రామచంద్రుడు, జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు, టిడిపి టౌన్ పార్టీ అద్యక్షులు గవిడి నాగరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముల్లు వెంకటరమణ, మెరకముడిదాం మాజీ ఎంపిపి కోట్ల మోతీలాల్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, గర్భిణులు

# తెలంగాణ బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు కేటీఆర్ కీలక కామెంట్స్



**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 16 తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా బీసీ సంఘాలు జరపనున్న రాష్ట్ర బంద్‌కు బీఆర్ఎస్ మద్దతిచ్చింది. వివరాలు అక్టోబర్ 18వ తేదీన బీసీ సంఘాలు జరపనున్న బంద్‌కు మద్దతు కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బీసీ సంఘాల నేతలు, రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో ఓబీసీ సంక్షేమ శాఖ ఉండాలని కోరిన ఏకైక తొలి నాయకుడు కేసీఆర్ అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపైన తమ పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా తాము చెప్పామని తెలిపారు. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించిందని చెప్పారు. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదని విమర్శించారు.

కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు తాము కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు ఇచ్చామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపైన ఐదు రకాలుగా మాట్లాడుతోందని విమర్శించారు. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరపున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెబుతుందని మండిపడ్డారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని తాము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు.బి

బీసీ రిజర్వేషన్లకు తమ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇచ్చిందని చెప్పారు. తప్పులు చేసిన కాంగ్రెస్ పార్టీని ఖచ్చితంగా త పార్టీ తరపున నిలదీస్తూనే ఉంటామని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాల ప్రతి ప్రయత్నాన్ని తమ పార్టీ తరపున సపోర్ట్ చేస్తామని అన్నారు. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటామని అన్నారు.

బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ప్లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటామని అన్నారు. కాంగ్రెస్ తెచ్చిన 42 శాతంరిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42 శాతం వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉందని అన్నారు. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, మోదీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుందని అన్నారు. ఇండి కూటమి, ఎన్డీయే రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకువెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందామని పిలుపునిచ్చారు. అక్టోబర్ 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు.

# మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ కాయిన్ మోసం కింగ్‌పిన్ అరెస్ట్




**కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్**

అక్టోబర్ 16 ఆన్‌లైన్‌లో మెటా ఫండ్ అనే నకిలీ కాయిన్ యాప్‌ను సృష్టించి, అధిక లాభాల ఆశ చూపి ప్రజల నుండి సుమారు రూ. 25 కోట్ల నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు వసూలు చేసి మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావు మల్కాజ్‌గిరి, హైదరాబాద్ నివాసి ను కరీంనగర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ల తయారీలో నైపుణ్యం కలిగిన లోకేశ్వర్‌రావు, కరీంనగర్‌కు చెందిన తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్ లతో కలిసి ఈ మోసానికి ప్రణాళిక రచించారు.

మోసం వివరాలు:

లోకేశ్వర్‌రావు నకిలీ మెటా ఫండ్ ఆన్‌లైన్ యాప్‌ను, కాయిన్లను సృష్టించారు.

రూ. 90,000 పెట్టుబడికి 1,000 కాయిన్లు ఇస్తామని, నెల రోజుల్లో మూడు రెట్లు లాభంతో అమ్ముకోవచ్చని ప్రజలను నమ్మించారు. బాధితులను నమ్మించడానికి రిసార్ట్‌లు, గోవా, విదేశీ ట్రిప్‌లకు తీసుకెళ్లి ప్రలోభాలకు గురిచేశారు. బాధితుల నుండి డబ్బును నగదు రూపంలో తీసుకుని, కేవలం ఆన్‌లైన్‌లో నకిలీ ఐడీలు, కాయిన్లను కేటాయించారు. డబ్బు విత్‌డ్రా చేయలేని విధంగా యాప్‌ను రూపొందించారు.

చివరికి యాప్‌ను ఆన్‌లైన్ నుండి తొలగించి ప్రజలను మోసం చేశారు.

దర్యాప్తు, అరెస్టులు:

కరీంనగర్ రూరల్ మరియు కరీంనగర్-II టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ప్రాథమిక దర్యాప్తులో తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్‌లను గతంలోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు వరాలు: లోకేశ్వర్‌రావును బుధవారం ఎల్.యం.డి. అలుగునూరు వద్ద అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి బాధితుల డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తుల పత్రాలు, 30 తులాల బంగారం, మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు, అలాగే ప్రధాన నిందితుడి వద్ద నుండి ఒక బి.ఎం.డబ్ల్యూ. కారు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని ఛేదించిన పోలీస్ సిబ్బందిని కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు.

ప్రజలకు విజ్ఞప్తి:

ఆన్‌లైన్ ద్వారా అధిక లాభాలు వస్తాయని చెప్పి పెట్టుబడులు పెట్టమని ఎవరైనా చెబితే జాగ్రత్త వహించాలని, తప్పుదోవ పట్టించే యాప్‌లు లేదా అనుమానాస్పద పెట్టుబడి పథకాలలో డబ్బు పెట్టి మోసపోవద్దని కమిషనర్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ జిల్లా పోలీస్ తెలియజేశారు. మోసాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే Dial-100-1930 సైబర్ హెల్ప్‌లైన్, కు సమాచారం ఇవ్వగలరు.

# మిర్చి రైతులకు మెరుగైన ధరలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుంటూరు జిల్లా ప్రతినిధి : రైతులకు మెరుగైన ధరలు లభించేలా కృషి చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. గురువారం జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి ఆమె మిర్చి యార్డులో కార్యకలాపాలు పరిశీలించారు. రైతు నుండి ఎగుమతిదారు వరకు జరిగే ప్రక్రియను తనిఖీ చేశారు. రైతుల శ్రేయస్సుకు సహకరించి కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు. బిడ్డింగ్ రూమ్‌ను పరిశీలించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలను మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, యార్డు ఇన్‌ఛార్జ్ సుబ్రహ్మణ్యం, వ్యాపారులు వివరించారు. మిర్చి యార్డులో రైతులు స్వయంగా విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని వివరించారు. 415 మంది ట్రేడర్లు మిర్చి కొనుగోలు చేస్తారని కలెక్టర్‌కి వివరించారు. మార్కెట్ ధరకు అనుగుణంగా ఎగుమతి ధరలు ఉంటాయన్నారు. పంట కాలంలో రెండు లక్షల బస్తాల వరకు సరుకు వస్తుందని, మిగిలిన కాలంలో ఏభై వేల బస్తాల వరకు వస్తాయని చెప్పారు. చైనా, థాయిలాండ్, కొలంబో, ఇండోనేసియా, మలేసియా తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతులు జరుగుతాయన్నారు. తేజ రకం ఎగుమతుల్లో ప్రధానమైనదని పేర్కొన్నారు. 334, 341 రకం స్థానిక వినియోగానికి ఉపయో గిస్తారని తెలిపారు.